## 'స్వచ్ఛదనం-పచ్ఛదనం'పై అవగాహన ర్యాలీ..

ఆరెమైసమ్మ దేవాలయం వద్ద 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్

బండ్లగూడ, ఆగస్టు 5: ప్రభుత్వ ఆదేశాల మేరకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమంపై అవగాహన ర్యాలీని కార్పొరేషన్ అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఇరిగేషన్ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్, అడిషన ల్ కలెక్టర్ ప్రతిమసింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆరెమైసమ్మ దేవాలయం వద్ద స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి ఆరెమైసమ్మ దేవాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ లతాప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

● రాజేంద్రనగర్‌లో కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా ఆమె ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల సిబ్బంది, నాయకులు శ్రీనివాస్, సంజీవ, సూర్యప్రకాశ్‌రెడ్డి, రోజ, రాజుముదిరాజ్ మహేశ్, జయప్రకాశ్, ఏఈ వెన్‌కోబా, సూపర్‌వైజర్ ప్రవీణ్‌కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

**బోరబండలో..**

ఎర్రగడ్డ, ఆగస్టు 5: బల్దియా ఆధ్వర్యంలో బోరబండలో సోమవారం 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్‌లోని పీలీదర్గా పరిసరాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, పచ్ఛదనం ఆవశ్యకత గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి మొక్కలు పంపిణీ చేశారు. బల్దియా డిప్యూటీ కమిషనర్ ఎస్లావత్‌నాయక్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, వివిధ విభాగాల అధికారులు రాజ్‌కుమార్, భరత్, విజయకుమార్, వెంకటకృష్ణ, యూసుఫ్, ఎస్ఎఫ్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

బోరబండలో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో బల్దియా అధికారులు, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్

యూసుఫ్‌గూడ డివిజన్, కమలాపురి కాలనీలో 'స్వచ్ఛదనం.. పచ్ఛదనం' కార్యక్రమంలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దేదీప్య విజయ్

# మొక్కలునాటి.. సంరక్షించాలి

### పలు ప్రాంతాల్లో 'స్వచ్ఛదనం-పచ్ఛదనం'పై అవగాహన ర్యాలీలు.. పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్లు, అధికారులు

జూబ్లీహిల్స్, ఆగస్టు 5: పారిశుధ్య నిర్వహణతో స్వచ్ఛదనం.. మొక్కలు పెంచి పచ్ఛదనం పెంపొందించి పర్యావరణాన్ని కాపాడాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షు డు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. సోమవారం యూసుఫ్‌గూడ డివిజన్ కమలాపురి కాలనీ సంక్షేమ సంఘంలో 'స్వచ్ఛదనం.. పచ్ఛదనం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛదనం.. పచ్ఛదనం వాహనాలను కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్‌తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అధికారులు, నాయకులతో కలిసి ఆయన మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, ఈఈ రాజ్‌కుమార్, ఇతర అధికారులతో పాటు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోశ్, నర్సింగ్‌దాస్, బసవరాజు, శ్రీనివాస్, ఫహీన్, అమ్మాజీ, గీతా గౌడ్, ప్రసన్న, అశోక్, నిర్మల, నాగమణి, రేష్మ, దుర్గ, సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ లో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

**పచ్ఛదనాన్ని పెంచి స్వచ్ఛతను కాపాడాలి..**

పచ్ఛదనాన్ని పెంచి స్వచ్ఛతను కాపాడాలని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛదనం.. పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా స్థానికులకు మొక్కలు పంపిణీ చేశారు.

**శుభ్రమైన పరిసరాలు ప్రశాంతతను ఇస్తాయి..**

వెంగళరావునగర్, ఆగస్టు 5 : శుభ్రమైన పరిసరాలు మనసుకు ప్రశాంత తను ఇస్తాయని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. సోమవారం జవహర్‌నగర్‌లో జీహెచ్ఎంసీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమం లో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఎస్లావత్ నాయక్, ఈఈ రాజ్‌కుమార్, మల్లికార్జున్, ఏఈ అవినాష్, ఇన్‌చార్జి అలీ, వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, విజయ్ ముదిరాజ్, అంబటి రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

**సంరక్షణ బాధ్యత తీసుకోవాలి..**

మొక్కల పెంపకంతో పర్యావరణం సమతుల్యంగా ఉంటుందని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ అన్నారు. సోమవారం జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కాలనీవాసులు మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు జీహెచ్ఎంసీ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ఇస్లావత్ నాయక్‌తో కలిసి పాఠశాల విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఈ రాజ్ కుమార్, మల్లికార్జున్, ఏఈ అవినాష్, ఇన్‌చార్జి అలీ, తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి**

మైలార్‌దేవ్‌పల్లి: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నా రు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమంలో భాగంగా సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ రాజీవ్‌గృహకల్పలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటడం ఒక్కటే మార్గమన్నారు. భావితరాలకు బంగారు భవిష్యత్ అందించేందుకు ఇప్పటి నుంచే మొక్కలు నాటి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ పాల్గొన్నారు.

## విజయవంతం చేద్దాం..

### 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమంలో ఎమ్మెల్యే, అధికారులు

మణికొండ మున్సిపాలిటీలో జెండా ఊపి 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మణ్ నరేందర్‌రెడ్డి

మణికొండ, ఆగస్టు 5 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలలో సోమవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి 'స్వచ్ఛదనం-పచ్ఛదనం'పై అవగాహన, పరిసరాల పరిశు భ్రత, తడిపొడి చెత్త, పిచ్చిమొక్కల తొలగింపు, సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ, సదస్సులు నిర్వహించారు. మణికొండలో జరిగిన అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేంద ర్‌రెడ్డి, కమిషనర్ ప్రదీప్‌కుమార్, కౌన్సిలర్ల, విద్యార్థులతో కలిసి అల్కాపూర్ చింతచెట్టు సర్కిల్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్న నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

**ప్రతి పౌరుడు మొక్కలు నాటాలి : చైర్‌పర్సన్**

పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన, భవిష్యత్ తరాలకు ఉజ్వళమైన భవిష్యత్‌తో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి పౌరుడు విధిగా మొక్కలునాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ అన్నారు. 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ వైస్ చైర్మన్ విజయబాబు, కమిషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ఆమె సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల్లో మధురస్మృతులను మిగిల్చేవిధంగా ప్రతి ఒక్కరి పుట్టిన రోజున ఓ మొక్కను బహుమతిగా అం దించి ..చిరకాలం గుర్తుండేలా పిల్లలకు కొత్తపద్ధతిలో పాఠాలు నేర్పాలని చైర్‌పర్సన్ నాగపూర్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పాలిటీ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నార్సింగి మున్సిపాలిటీలో మానవహారంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు

## తెలంగాణకు బీఆర్ఎస్‌యే శ్రీరామరక్ష

### ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్

చౌదర్‌గూడలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్

శంషాబాద్ రూరల్, ఆగస్టు 5 : తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్షగా ఉంటుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్ పేర్కొన్నారు. సోమవారం శంషాబాద్ మండలంలోని చౌదర్‌గూడ, సుల్తాన్‌పల్లి, కవ్వగూడ గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యటించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బలంగా ఉన్న పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ఇటీవల ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పార్టీ మారడంతో కొంత మంది పార్టీలోనుంచి వెళ్లినా బీఆర్ఎస్‌కు ఎలాంటి నష్టం లేదని వివరించారు. కార్యకర్తలు, నాయకులతో పార్టీని బలోపేతం చేయడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ధీటుగా ఎదుర్కొని ముందుకు సాగుదామని తెలిపారు. పార్టీలో ఉన్న నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని పార్టీ అధినేత హామీ ఇచ్చిన్నట్లు వివరించారు. గ్రామాల్లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు దిద్యాల శ్రీనివాస్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, లీగల్‌సెల్ అధ్యక్షుడు కొన్నమొల్ల శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, శంకర్‌రెడ్డి, సుల్తాన్‌పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమార్‌గౌడ్, బాల్‌రాజ్ గౌడ్, సుధాకర్‌గౌడ్, వీరాచారి, మాలకృష్ణ, వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సిద్ధుఖ్‌బాయి, చౌదరిగూడ గ్రామ ఇన్‌చార్జి కొమ్మగోపాల్, ప్రశాంత్, అనంతుల రమేశ్, ఆంజనేయులుగౌడ్, జంగారావు, బక్క సుధాకర్, కవ్వగూడ మాజీ ఉపసర్పంచ్ కుక్కల కృష్ణ, మాజీ ఎంపీటీసీ నాగేశ్, నాయకులు కాటి మురళి, జంగయ్య, రాజేందర్, కృష్ణ, నవీన్‌యాదవ్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పేదలకు అందాలి : సీపీఐ

మణికొండ, ఆగస్టు 5: అర్హులైన ప్రతి పేదవాడికి తెల్లరేషన్ కార్డు అందించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేద గడపకు అందే విధంగా చూడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. సోమవారం గండిపేట మండల పరిధిలోని నార్సింగ్‌లో జరిగిన సీపీఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల నమ్మకాన్ని పొందాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకపోతే దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు ఆందోళన నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్‌రావు, బాబురావు, మల్లేశ్, స్వామి, శంకరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ నూతన మండల కార్యదర్శిగా స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మార్కండేయనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ కార్యవర్గం..

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 5: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, మార్కండేయనగర్ గణేశ్ ఉత్సవ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడిగా రావుల నవీన్, ఉపాధ్యక్షుడిగా మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా మధుగౌడ్, సహాయ కార్యదర్శిగా సురేశ్, కోశాధికారిగా భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా చింటురెడ్డి, రాజు, శశిరాజ్, వెంకటేశ్, విజయ్‌యాదవ్, సాయియాదవ్, శివ, బాలాజీ, కాలరాజు, శివలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. రానున్న గణేశ్ ఉత్సవ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, వీరాంజనేయస్వామి దేవాలయం అసోసియేషన్ కమిటీ సమన్వయంతో గణేశ్ ఉత్సవాలను నిర్వహిస్తామని నూతన కమిటీ అధ్యక్షుడు రావుల నవీన్‌కుమార్ తెలిపారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన నవీన్‌కుమార్‌ను నవోదయ యువజన సంఘం సభ్యులు సన్మానించారు.

## ప్రజావాణికి రెండు ఫిర్యాదులు

బండ్లగూడ, ఆగస్టు 5: ప్రజలు తమ దృష్టికి తీసుకవచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి రెండు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఇందులో ఒకటి టౌన్ ప్లానింగ్ విభానికి సంబంధించి, మరొకటి ఇంజినీరింగ్ విభాగానికి చెందినవి అని తెలిపారు. వెంటనే ఆయా ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటామన్నారు.

**ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి**

బండ్లగూడ, ఆగస్టు 5 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని స్థానికుడు మన్నె మోహన్ సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సర్వే నంబర్ 21లోని ఒక ఎకరం 13గుంటల స్థలాన్ని కొందరూ బిల్డర్లు కబ్జా చేస్తున్నారని, అధికారులు వెంటనే స్పందించి ఆ స్థలాన్ని కాపాడి నిరుపేదలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**రామంజాపూర్‌లో పశువైద్య ఉప కేంద్రం ..**

శంషాబాద్ రూరల్, ఆగస్టు 5 : మండలంలోని రామంజాపూర్ గ్రామంలో పశువైద్య ఉప కేంద్రాన్ని మండల పశువైద్యాధికారి శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామంజాపూర్ గ్రామంలో పశువైద్య కార్యాలయం లేకపోవడంతో రైతులు వారి పశువులను ఇతర గ్రామాలకు దాదాపు 10 కిలోమీటర్ల దూరం తీసుకుపోవాల్సి వస్తుంది. దీంతో ఇక్కడ ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానిక రైతుల కోరిక మేరకు పంచాయతీ ఆవరణలోని ఒక గదిలో ఉప కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దీంతో పాటు ముగజీవాలకు నట్టల నివారణ ముందులు వేయించాలని సూచించారు. ప్రకాశ్, క్రాంతి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం

### పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌కుమార్

శంషాబాద్ రూరల్, ఆగస్టు 5 : పర్యవరణ పరిరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌కుమార్ తెలిపారు. సోమవారం శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ, శంకరాపూర్ గ్రామాల్లో నిర్వహించిన 'స్వచ్ఛదనం- పచ్ఛదనం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటి..మాట్లాడుతూ.. పర్యవరణ పరిరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. అందుకోసం అధికారులు ప్రత్యేక చొరవతీసుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మున్నీ, ఎంపీవో ఉషా, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, నాయకులు మహిళలు పాల్గొన్నారు.

**శంషాబాద్ మున్సిపాలిటీలో..**

శంషాబాద్ మున్సిపాలిటీలో 'స్వచ్ఛదనం- పచ్ఛదనం' కార్యక్రమంపై మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అధికారి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ..స్వచ్ఛ మున్సిపాలిటీ కోసం అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శంషాబాద్ మున్సిపాలిటీని ఆదర్శంగా తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండిగోపాల్, కౌన్సిలర్లు మేకల వెంకటేశ్, భాగ్యలక్ష్మి, రేఖగుప్తా, ఆయిల్‌కుమార్, జాంగీర్‌ఖాన్‌లతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దగోల్కొండ గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌కుమార్, తదితరులు

## బద్ధ శత్రువులు.. ఒక్కటయ్యారు..

స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం ర్యాలీలో ఒక్కటిగాసాగుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్

మణికొండ, ఆగస్టు 5 : మొన్నటి వరకు వారిద్దరు బద్ధ శత్రువులు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకాశ్‌గౌడ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మణికొండ మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్ ముదిరాజ్‌లు పోటీపడ్డారు. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో వీరిద్దరి కోసం వేలాదిమంది నాయకులు, కార్యకర్తలు శ్రమించడమే కాకుండా గొడవలకు దిగి కేసులు కూడా నమోదయ్యాయి. ఇవేమి పట్టని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కాంగ్రెస్ గూటికి చేరారు. ఇప్పుడు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, నరేందర్ ముదిరాజ్‌లు ఒక్కటయ్యారు.. సోమవారం మణికొండలో జరిగిన 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమంలో చేతులు కలుపుకుని నడిచారు. ఈ దృశ్యాన్ని చూసిన ఇరువురి అనుచరులు బిత్తరపోయారు. ఇన్నాళ్లు వీళ్ల కోసం కోట్లాడుకుంటే వారంతా ఒక్కటేనా అంటూ ప్రశ్నించుకున్నారు. వీరిలో ఎవరిని నమ్మాలో అర్థకావడం లేదని...ఇద్దరూ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని..అంతా అక్రమాలు, కబ్జాలే అధికమంటూ ప్రజలు విమర్శలు చేసుకుంటుండటం విశేషం.

### పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు మార్పును

## ఉపసంహరించుకోవాలి

ఖైరతాబాద్, ఆగస్టు 5 : స్వాతంత్ర్య సమరయోధులు పొట్టి శ్రీరాములు పేరుతో ఉన్న తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చాలన్న యోచనను కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. ఖైరతాబాద్ చింతల్‌బస్తీలోని ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డిగా మార్చాలని అసెంబ్లీలో చర్చకు తీసుకువచ్చారని, దానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు అని, అంతటి మహోన్నత వ్యక్తి పేరు మార్చాలని యోచించడం సరికాదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన సురవరం ప్రతాప్ రెడ్డి పేరును తాము అగౌరవ పర్చడం లేదని, ఇతర వాటికి, ప్రముఖ స్థలాలకు పెడితే తమకు అభ్యంతరం లేదన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. వెంకటేశ్వర్లు, అశోక్ కుమార్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ ..

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 5: కేరళ వాయనాడ్ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి కోరారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో అకాల వర్షాలు, వరదలతో ప్రజలు 350మందికి పైగా మృతి చెందారని, వేలసంఖ్యలో నిరాశ్రయులయ్యారని, వారిని ఆదుకోవాలని కోరుతూ దుకాణాల నుంచి విరాళాలు సేకరిస్తున్నామన్నారు. వరద బాధితుల సహాయార్థం మానవత్వం కలిగిన ప్రతి ఒక్కరూ తోచిన విధంగా ధన, వస్తురూపేన సహాయం అందించాలన్నారు. సేకరించిన విరాళాలను రాష్ట్ర నాయకత్వం ద్వారా కేరళ ప్రజలకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జె.విజయానందం గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె.ఆనంద్‌గౌడ్, జె.సదానందంగౌడ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఆనంద్, రాజు, సాయిలు, పెంటయ్య, హరి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.